తెల్లం విజయాన్ని కాంక్షిస్తూ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం, అక్టోబర్ 30 : భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్‌గేట్ వద్ద ఉన్న కనకదుర్గ ఆలయంలో సోమవారం బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు చింతాడి రామకృష్ణ వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం నాలుగు ప్రచార వాహనాలకు ఆలయం వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించగా, తెల్లం వెంకట్రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ తాతా మధు ఆధ్వర్యంలో ప్రచారరథాలను ప్రారంభించారు. ఆలయం వద్ద నుంచి చర్ల రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయం వద్దకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. దారిపొడవునా జై కేసీఆర్, జైజై కేసీఆర్, బీఆర్ఎస్ జిందాబాద్, తెల్లం గెలుపు.. అభివృద్ధికి మలుపు అంటూ కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, ఎండీ నవాబ్, బొలిశెట్టి రంగారావు, తాండ్ర రమణారావు, నరసింహారావు, రేపాక పూర్ణ, తాళ్లపల్లి రమేశ్, సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు, ప్రభోద్‌కుమార్, పూనెం వీరభద్రం, లకావత్ వెంకటేశ్వర్లు, చుక్కా సుధాకర్, మహిళా నాయకులు గంగా భారతి, సీతామాలక్ష్మి, అనురాధ, మదారి, మానె కమల, కేతినేని లలిత పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, బీఆర్ఎస్ మండల నాయకులు

పట్టణంలో ప్రధాన రహదారిపై ప్రచారరథాలతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధిని చూడండి.. ఆదరించండి
తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, అక్టోబర్ 30 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఈ ప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించాలని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని తూరుబాక, మారాయిగూడెం, చెరుపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలోనే రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, ఏ పథకం ప్రవేశపెట్టినా అది ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అమలుచేస్తూ తెలంగాణను అగ్రగామిగా నిలిపారన్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా, నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, అధికార ప్రతినిధి జానీపాషా, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, తూరుబాక సర్పంచ్ భూక్యా చందు, బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లి శేఖర్, ఎంపీటీసీ తిరుపతిరావు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, అక్టోబర్ 30 : భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. ఈ ప్రత్యేక వస్త్రాలంకరణలో సీతారామ, లక్ష్మణమూర్తులు మరింత రమణీయంగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం జరిపారు. స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

బూత్‌కమిటీల బాధ్యతలు సక్రమంగా నెరవేర్చాలి : తాతా మధు

బూత్‌కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

భద్రాచలం, అక్టోబర్ 30 : ఎన్నికలకు ఎక్కువ సమయం లేనందున బూత్‌కమిటీలు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లకు ప్రచార విషయాలపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని అన్నారు. సైనికుల్లాగా పనిచేసి తెల్లం వెంకట్రావు గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, తిప్పన సిద్ధులు, కోటగిరి ప్రభోద్‌కుమార్, చాట్ల రవికుమార్, తాండ్ర వెంకటరమణారావు, బొలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేశ్, రేపాక పూర్ణ, తాండ్ర నరసింహారావు, మామిళ్ల రాంబాబు, బొల్లా రాంబాబు, బొంబోతుల రాజీవ్, ఎల్వీ, రత్నం రమాకాంత్, రజనీకాంత్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలిస్తున్న జిల్లా కో ఆర్డినేటర్ సైదులు

జూలూరుపాడు, అక్టోబర్ 30 : ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం మండల కేంద్రాల్లో వారంలో ఒకరోజు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో ఆర్డినేటర్ ఎస్‌కే సైదులు పేర్కొన్నారు. మండల కేంద్రం జూలూరుపాడులోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో, ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి ఐఈఆర్‌పీ సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు జ్యోతి, మండల రిసోర్స్‌పర్సన్లు సాంబశివరావు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గీత, భాస్కర్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 30 : పేకాట స్థావరంపై పాల్వంచరూరల్ పోలీసులు సోమవారం దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని సూరారం శివారులో ఇద్దరు యువకులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ పోలీసులు దాడి చేసి వారిని ఆదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5,170 స్వాధీనం చేసుకున్నారు. గుగులోతు లాకు, కారం చంటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేటీపీఎస్ కర్మాగారంలో అన్నదానం

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సీఈ ప్రభాకర్‌రావు

పాల్వంచ, అక్టోబర్ 30 : శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కేటీపీఎస్ 5, 6 దశల కర్మాగారంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. కేటీపీఎస్ 5, 6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఈలు సర్వశ్రీ, వి.వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, బి.మోక్షవీర్, ఉద్యోగులు, ఆలయ కమిటీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 : వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి సోమవారం తీర్పు చెప్పారు. అశ్వాపురం మండలం గొందిగూడేనికి చెందిన కాక లక్ష్మణరావు 2020 జూలై 22న తన ఫిర్యాదులో తన కుమారుడు నవీన్, అతడి స్నేహితుడు సంతోష్ ప్రసాద్ కలిసి 21 జూలై 2020న బైక్‌పై డ్యూటీకి అశ్వాపురం వెళ్తుండగా మార్గమధ్యంలో బురఖా చంటి అలియాస్ చంటిబాబు, జంపన్న మరో బైక్‌పై వస్తూ ఢీ కొట్టారు. ఈ ఘటనలో గొడవ కారణంగా మనస్థాపానికి గురైన నవీన్ రావిచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కోర్టులో 14మంది సాక్షులను విచారించారు. చంటిబాబు, జంపన్నపై నేరం రుజువుకావడంతో మూడు సంవత్సరాల సాధారణ జైలు, రూ.3 వేలు జరిమానా విధించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.